SAGAR BOREWELLS
Wishes a Happy Vinayaka Charthi
Pro. M.Rameshbabu
Mangalagiri
Ph: 7981075683, 9652246869

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Wish You a Happy
VinayakaCharthi

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):41 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం13-ఆదివారం19,సెప్టెంబర్ 2021




SAGAR BOREWELLS
Wishes a Happy Vinayaka Charthi
Pro. M.Rameshbabu
Mangalagiri
Ph: 7981075683, 9652246869

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

Wish You a Happy
VinayakaCharthi

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015


అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):41 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం13-ఆదివారం19,సెప్టెంబర్ 2021

## తదుపరి సీఎస్‌గా సమీర్ శర్మ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా డా.సమీర్ శర్మ నియమితులు కానున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో తదుపరి సీఎస్‌గా డా.సమీర్ శర్మ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఈయన రాష్ట్ర ప్రణాళిక, రిసోర్స్ మొబిలైజేషన్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.

State Control Room
0866-2410978
Covid -Health Advisory
Helpline: 104




# త్వరలో 23 నైపుణ్య కళాశాలలు

- నైపుణ్య ఆధారిత శిక్షణతో నిరుద్యోగ యువత భవితకు బంగారు బాటలు
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు శిక్షణ
- స్కిల్ డెవలప్మెంట్ పార్ట్ నర్స్ గా ప్రముఖ పరిశ్రమలు
- ఏపి విధానానికి నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డిసి) నుంచి అభినందనలు
- స్కిల్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబిఎం, టెక్ మహీంద్రా, దాల్మియా, డెల్, హెచ్.సి.ఎల్ తదితర 13 ప్రముఖ సంస్థలతో ఒప్పందం
- రూ.460 కోట్లతో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో 23 నైపుణ్య కళాశాలలు
- ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పులివెందులలో ఒక స్కిల్ ఇనిస్టిట్యూట్ కు శంఖుస్థాపన
- 6 స్కిల్ కాలేజీల నిర్మాణానికి టెండర్లు పిలిచిన ఏపీఐఐసి

**రాజధాని వార్తలు, అమరావతి:** విద్యార్థులకు మంచి భవిష్యత్ కావాలంటే చదువుతోపాటు వారిలో నైపుణ్యం అవసరం. ఆ నైపుణ్యం లేక అనేక పరిశ్రమలలో ఖాళీలు ఉన్నప్పటికీ, బయటి రాష్ట్రాల వారు వచ్చి ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో గడిచిన దశాబ్దాలలో అనేక మంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారు. ఈ పరిస్థితిని సమూలంగా మార్చి రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎక్కడ పరిశ్రమలున్నాయ్ ? వాటి అవసరాలేంటి? వారికి కావల్సిన మానవ వనరుల నైపుణ్యం ఎలా ఉండాలి? అనేదాని ఆధారంగా రూపొందించిన ఈ శిక్షణా కార్యక్రమం అందరి మన్ననలూ అందుకుంటూ, నిరుద్యోగులకు ఆశాకిరణంలా మారింది.



విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేస్తూ స్వల్ప విద్యార్హతలున్న వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేసి, కంపెనీలకు నిపుణులని అందుబాటులో ఉంచే లక్ష్యంతో మొదలైన ఈ వినూత్న ప్రాజెక్ట్ ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం, (పరిశ్రమ అనుకూలిత నైపుణ్య శిక్షణ) ఇతర రాష్ట్రాలను కూడా ఆకర్షిస్తూ ముందుకు సాగిపోతోంది. అంతేగాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో గడచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్డిసి) గణనీయమైన పురోగతిని సాధించింది. ఈ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో కొత్త కొత్త విధానాలతో దాదాపు 1.7 లక్షల మంది యువతను నిపుణులుగా తీర్చిదిద్ది , వివిధ కంపెనీల అవసరాలు తీర్చేందుకు సిద్ధం చేశారు.

పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా, ఆయా పరిశ్రమల సహకారంతోనే యువతకు శిక్షణ ఇవ్వడం, మరికొంత మందికి అదనపు శిక్షణ ఇవ్వడం, వారిని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడంతోపాటు ఆయా కంపెనీలు లేదా పరిశ్రమల్లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం. పరిశ్రమలు ఉండే చోటనే యువతకు శిక్షణ ఇవ్వడం వల్ల, శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారిని అక్కడే ఉద్యోగాల్లోకి తీసుకోనే అవకాశాలను మెరుగుపరచి, రాష్ట్రంలో నిరుద్యోగులకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన.

ఈ కార్యక్రమలో భాగంగా ఎపిఎస్ఎస్డిసి శ్రీసిటీ క్లస్టర్, ఫార్మ కస్టర్, సోలార్ సెక్టార్, టెక్స్ టైల్స్ క్లస్టర్లతో భాగస్వామ్యం అయింది. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం కింద 6,544 మందికి పైగా శిక్షణ ఇవ్వడంతోపాటు వారందరికీ ఉద్యోగాలు కల్పించడం జరిగింది. మరో 40 ఇండస్ట్రీలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ తరహా నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందుకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డిసి) కూడా ఎపిఎస్ఎస్డిసిని అభినదించింది.

దీంతో పాటు ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకెవీవై) కింద 43,167 మందికి శిక్షణ ఇవ్వడంతోపాటు, 19,446 మందికి ఉద్యోగ అవకశాలు కల్పించడం జరిగింది. జాతీయ స్థాయిలో ఎక్కువ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రాల్లో మనకు రెండో స్థానం దక్కింది. ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మానుఫ్యాక్చరింగ్ (ఈఎస్డీఎం) స్కీమ్ కింద ఎలక్ట్రానిక్ సెక్టార్ లో విద్యార్థులు, నిరుద్యోగ యవతకు శిక్షణ ఇస్తున్నారు. 9, 10 వ తరగతి, ఐటిఐ, డిప్లొమా,

2లో

## శ్రీ శారదా పీఠాధిపతులను కలిసిన టీటీడీ ఈవో



**రాజధాని వార్తలు, విశాఖ:** తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జవహర్ రెడ్డి శనివారం(12-09-2021) విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను కలిసారు. శనివారం రిషికేష్ వెళ్ళి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ చేపట్టాల్సిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఈఓ జవహర్ రెడ్డికి సూచనలు చేసారు. గిరిజన, హరిజన ప్రాంతాల్లో భజన మండళ్లకు పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని ఆలయాలను కేంద్రంగా చేసుకుని టీటీడీ తరపున హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. తిరుమలలో సాంప్రదాయ భోజనం పేరిట శ్రీవారి ప్రసాద విక్రయం సరికాదని, విరమించుకోవాల్సిందిగా చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సూచించామని తెలిపారు. సాంప్రదాయ భోజన విక్రయాలను నిలిపివేస్తూ నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. టీటీడీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఈవో జవహర్ రెడ్డి ఈ సందర్భంగా పీఠాధిపతుల దృష్టికి తీసుకొచ్చారు. చిల్డ్రన్ స్పెషాలిటీ హాస్పిటల్ ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ఈ మేరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. టీటీడీ ద్వారా గోరక్షణ కోసం విస్తృత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వీటిపై స్వరూపానందేంద్ర స్వామి ఈఓ జవహర్ రెడ్డిని అభినందించారు.





Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu
Call us:
9440662699
RAJADHANIVARTALU.COM

BUY A VILLA PLOT @ EPITOME AND WIN A LUXURY VILLA WORTH 1 CR

'S' Rice Suppliers
"Eat Healthy Rice"
Vijayawada - 9849741984

# యన్ఆర్ఐ లో అరుదైన కీహోల్ శస్త్రచికిత్స


వివరాలను వెల్లడిస్తున్న డాక్టర్లు

- యన్ఆర్ఐ హాస్పిటల్లో అరుదైన కీహోల్ సర్జరీ శస్త్రచికిత్స
- ఎముకను కట్ చేయకుండా
- ఛాతి తెరవకుండానే చిన్న రంధ్రంతో చికిత్స - 2 లేక 3అం.
- కొద్దీ రోజులలోనే త్వరగా కోలుకోవచ్చు - 3 రోజులు
- ఇతర వ్యాధులు సోకే అవకాశం తక్కువ
- రక్తం ఎక్కువగా పోయే అవకాశం లేదు
- తక్కువ ఖర్చులతోనే...

**రాజధాని వార్తలు,మంగళగిరి:** మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని చినకాకాని గ్రామంలో గల యన్ఆర్ఐ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. గుండె శస్త్ర చికిత్సను ఛాతి తెరవకుండానే చిన్న రంధ్రం ద్వారా విన్నూత్న పద్ధతిలో బైపాస్ సర్జరీ నిర్వహించారు. ఇటీవల (08 -09 -2021 )బుధవారం ఆస్పత్రిలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్లు వివరాలు వెల్లడించారు. వట్టిచెరుకూరు మండలం చెమళ్లపూడి గ్రామానికి చెందిన మహిళకు 51 సంవత్సరాల వయసు. ఆమె నాలుగు సంవత్సరాలుగా గుండె వ్యాధితో బాధపడుతున్నారు. అయితే గత మంగళవారం (07 -09 -2021 ) న ఆమెకు ఈ అరుదైన చికిత్స నిర్వహించారు.గురువారం ఆమె పూర్తిస్థాయిలో కోలుకుని విలేకరుల సమావేశానికి హాజరయ్యారు.

చిన్న రంధ్రం ద్వారా శస్త్ర చికిత్స చేయడం వలన రోగులు రెండు రోజుల లోనే ఇంటికి వెళ్లే అవకాశముందని, వైఎస్సార్ఆరోగ్యశ్రీ ప్రారంభమైన అనంతరం యన్ఆర్ఐ ఆస్పత్రి సుమారు పదివేల శస్త్రచికిత్సలు చేసిందని, అత్యాధునిక టెక్నాలజీతో ఆపరేషన్ చేయడం జరిగిందని డాక్టర్ విజయ కుమార్ తెలిపారు. ఆస్పత్రిలో జరిగిన శస్త్రచికిత్సలలో 99 శాతం విజయం సాధించడం గర్వంగా ఉందన్నారు.అత్యంత అధునాతన టెక్నా హోల్ సర్జరీ విజయవంతంగా చేశామని తెలిపారు. కీహోల్ సర్జరీ అంటే ఛాతి మధ్యలో ఉన్న ఎముకను కట్ చేయకుండా పక్కటెముకల క్రింద చిన్న రంధ్రం ద్వారా సర్జరీ చేయడమన్నారు.ఈ టెక్నాల జీలో రాష్ట్రంలో తొలిసారిగా తమ ఆస్పత్రిలో జరిగిందని డాక్టర్ వరప్రసాద్ తెలిపారు.

సీఈవో వెంకట్ మాట్లాడుతూ ఆపరేషన్ విజయవంతం కావడం సంతోషకరమన్నారు. ఈ సర్జరీ ఆరోగ్యశ్రీ ద్వారా కూడా చేస్తామన్నారు. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో మరింత మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన మౌలికవసతులు టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడానికి రోడ్ మ్యాప్ సిద్ధంచేశామన్నారు.ఇప్పటికే 500లీటర్ల ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేశామని,మరో పది రోజులలో మరో 500లీటర్ల ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా క్రిటికల్ కేర్ ఐసీయూ బెడ్ లను రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట 150 క్రిటికల్ కేర్ బెడ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

డైరెక్టర్ ట్రాన్స్ ప్లాంట్ సర్వీసెస్ (అవయవ మార్పిడి శస్త్రచికిత్స సంచాలకులు) డాక్టర్ మస్తాన్ మాట్లాడుతూ స్థానికులు, అలాగే రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు యన్ఆర్ఐ హాస్పిటల్ లోని ఆధునిక వైద్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే గుండె వ్యాధులున్న వారు కీహోల్ సర్జరీ వైద్యం చేయించుకోవటం ద్వారా అతి కొద్దీ 3 రోజులలోనే త్వరగా కోలుకుని హాస్పిటల్ నుండి ఇంటికి వెళ్లవచ్చని డాక్టర్ మస్తాన్ తెలిపారు.

రాజధాని వార్తలు

# రోడ్డు ప్రమాదాలు-నియంత్రణ

రోడ్డు ప్రమాదాలు ప్రతి రోజు, ప్రతి వారము, ప్రతి నెల, ప్రతి సంవత్సరం చూస్తూనే ఉన్నాం, వింటూనే ఉన్నాం, ప్రచార మాధ్యమాలలో చదువుతూనే ఉన్నాం, ప్రతి వాహన చోదకుడు తన జీవిత కాలంలో ఒకసారైనా ప్రమాదానికి గురి అవుతాడని నానుడి. మన దేశంలో ఈ రోడ్డు ప్రమాద అవకాశాలు ఎక్కువ అని ఖచ్చితంగా చెప్పగలను. ఈ రోడ్డు ప్రమాదాలకు కారణాలు కొన్ని చెప్పగలం. వాటిని నివారించగలం కూడా.

ఉదాహరణకు 1) రోడ్డు పై వెళ్తూ సిగ్నల్స్ ఇవ్వకుండా కుడి లేక ఎడమ వైపుకు తిరగటం 2). సిగ్నల్స్ ఇవ్వకుండా ఓవర్టేక్ చెయయటం 3) సిగ్నల్స్ ఇవ్వకుండా యు టర్న్ తీసుకోవటం, 4) సిగ్నల్స్ ఇవ్వకుండా లెఫ్టుకు లేక రైట్ టర్నగటం 5) ట్రాఫిక్ సిగ్నల్స్ చూడకుండా వెళ్ళటం 6)చట్టవిరుద్ధం గా పార్కింగ్ చేయటం 7) డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం 8)డ్రైవింగ్ సరిగ్గా నేర్చుకోక పోవటం 9)పరిమితికి మించిన అధిక వేగం 10) భారీ వాహనాలు పరిమితికి మించి అధిక లోడును తీసుకెళ్లటం 11) డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్లో మాట్లాడటం, మెసేజెస్ పంపటం, 12) రోడ్డుపై రద్దీని, పేపర్స్ను పారవేయడం, 13)వాహనానికి వాహనానికి మధ్య దూరం పాటించక పోవటం, 14)వర్షం పడినప్పుడు అతి వేగంగా వెళ్ళటం, 15)రోడ్డు మర్యాదలు, నియమ నిబంధనలు పాటించకపోవడం, ఇంకా ఎన్నెన్నో...కారణాలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

కనీస బాధ్యతగా సామజిక స్పృహతో , పౌర భావనతో పైన ఉదహరించిన వాటిల్లో చాలా వాటిని మనం నియంత్రించగలం. ప్రమాదాలనుండి సురక్షితంగా ఉండగలం. మొదటగా డ్రైవింగ్ శిక్షణ ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి. డ్రైవింగ్ నియమావళి ఖచ్చితంగా పాటించాల్సిందే. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించకుండా ఉండాల్సిందే. రోడ్డు పరిస్థితిని బట్టి, స్పీడ్ నియమాలను గమనించి వాహనాలను నడపాలి.అధిక లోడు తీసుకెళ్తే టైర్లు పగిలి ప్రమాదాలు జడగవచ్చు, ప్రభుత్వ చొరవతో అధిక లోడును నియంత్రించాల్సిందే. ఖచ్చితంగా సెల్ ఫోన్ మాట్లాడాలంటే వాహనాన్ని సురక్షిత ప్రాంతంలో ఆపవలసిందే. రోడ్డు పై రద్దీ వేస్తే వాహనాలు జారీ ప్రమాదాలు జరుగ వచ్చు. కొన్ని చోట్ల ఇసుక , మట్టి ఉండటంతో అనేక ప్రమాదాలు మనం తరచూ చూస్తున్నాం. ఇంకా చిన్నపిల్లలను సైతం బైక్ లను ఇచ్చి రోడ్డుపైకి పంపుతున్న తల్లి దండ్రులను ఏమనాలి !?

ఇక రోడ్డు నిర్మించిన తరువాత 2 లేక 3 సంవత్సరములకే ఎందుకు గుంతల మయమవుతుందో ప్రభుత్వాలు, రోడ్డు వేసిన కాంట్రాక్టు సంస్థలు చెప్పాలి. వారికీ ఎలాంటి బాధ్యత లేదా ? సరైన రోడ్డు లేక పోవటంతో ఎన్నెన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇసుక , మట్టి, కంకర సప్లై చేసే లారీలు రోడ్డు మీద పడకుండా జాగ్రత్త వహించాల్సిందే. లేకపోతె ప్రభుత్వం భారీగా జరిమానా వేసి వారిని నియంత్రణలోకి తీసుకు రాలేదా ? ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి విద్యార్థి దశలోనే డ్రైవింగ్ నియమాలు, అవగాహనా కార్యక్రమాలు నేర్పిస్తే బావుంటుందేమో !? పైన ఉందహరించిన వాటిపై ప్రజలు, విఘ్నులు, ప్రభుత్వాలు ఆలోచించాలి.

# త్వరలో 23 నైపుణ్య కళాశాలలు

1వ పేజీ తరువాయి

నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా శిక్షణ ఇస్తున్నారు.

ఎపిఎస్ఎస్డిసి, ప్రముఖ ఫ్రెంచి కంపెనీ డస్సాల్ట్ సిస్టమ్స్ సంయుక్తంగా 3 డి విభాగంలో శిక్షణ ఇచ్చేందుకు నాగార్జున యూనివర్సిటీలో మదర్ హబ్ 3 డి ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేశాయి. జెఎన్టీయూ అనంతపురం, ఆంధ్రా యూనివర్సిటీ, ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని 63 ఇంజనీరింగ్ కాలేజీల్లో డిజైన్ మానుఫ్యాక్చరింగ్ అండ్ అనాలసిస్ ద్వారా ఏరోస్పేస్, ఆటో మోటివ్, షిప్ బిల్డింగ్ విభాగాల్లో ఇప్పటి వరకు 66,670మంది శిక్షణ పొందారు. వీరిలో 3,982 మంది వివిధ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. 380 మంది వివిధ రకాల పేటెంట్లకు దరఖాస్తు చేశారు. 535 మంది స్కూప్స్ ఇండెక్స్ పబ్లికేషన్లు కు ఎంపికయ్యారు. 560 మంది విద్యార్థులు ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు రూపొందించారు.

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ , స్మార్ట్ ఫోన్ దిగ్గజం శామ్ సంగ్ సహకారంతో శామ్ సంగ్ ప్రిజమ్ (ప్రిపేరింగ్ అండ్ ఇన్ స్పైరింగ్ స్టూడెంట్ మైండ్స్) ను ఎపిఎస్ఎస్డిసి రాష్ట్రంలోనూ ప్రారంభించింది. శామ్ సంగ్- ఎపిఎస్ఎస్డిసి ప్రాజెక్టు కోసం ఆంధ్రా యూనివర్సిటీ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాకినాడ, కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, త్రిపుల్ ఐటి కర్నూలు లను ఎంపిక చేయడం జరిగింది. కంప్యూటర్ విజన్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ దకనెక్టెడ్ డివైజెస్, 5 జీ నెట్ వర్క్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ప్రాజెక్ట్స్ పై విద్యార్థులు నైపుణ్యం సంపాదించాలని నిర్దేశించడం జరిగింది.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సమయంలోనూ, ఫ్రంట్ లైన్ వర్కర్లుకి వర్చువల్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడ జరిగింది. ఫిండ్, ఆఫ్రికన్ సొసైటీ ఫర్ ల్యాబొరేటరీ మెడిసిన్, లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్, ఫ్యూచర్ లెర్న్ లాంటి సంస్థల సహకారంతో వివిధ కోర్సుల్లో సుమారు 3 వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా వర్చువల్ విధానం ద్వారా ఎపిఎస్ఎస్డిసి ఆధ్వర్యంలో ఏప్రిల్ 2021 నుంచి ఆగస్టు 31, 2021 వరకు మొత్తం 81 డ్రైవ్ లు, స్కిల్ కనెక్ట్ డ్రైవ్ లు, పూల్ డ్రైవ్ లు నిర్వహించగా 30,341 మంది హాజరయ్యారు. వీరిలో 6,412 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

భవిష్యత్ ప్రణాళికలో భాగంగా, ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీ చొప్పున 25 స్కిల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర గౌరవ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించి రూ.460 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగింది. ఇప్పటికే ఒక స్కిల్ ట్రైనింగ్ అకాడమీకి వైఎస్సార్ జయంతి సందర్భంగా పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో 5 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.20 కోట్ల అంచనా వ్యయంతో నైపుణ్య శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నారు. 45,520 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే స్కిల్ కాలేజీల్లో ఆరు క్లాస్ రూములు, రెండు ల్యాబ్‌లు, రెండు వర్క్‌షాపులు, ఒక స్టార్టప్ ల్యాబ్, అడ్మిన్, స్టాఫ్ గదులు ఉండే విధంగా డిజైన్ చేశారు. అంతే కాకుండా 126 మంది అక్కడే ఉండి శిక్షణ తీసుకునే విధంగా హాస్టల్స్‌ను కూడా నిర్మించనున్నారు.

అదే విధంగా ప్రతి కాలేజీలో ఆయా ప్రాంత అవసరాలకు అనుగుణంగా రెండు ప్రాధాన్యత కోర్సులను కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. రంగాలను బట్టి కోర్సు కాల వ్యవధి 3 నెలల నుంచి 6 నెలల వరకు ఉంటుంది. వీటిని బట్టి కనీసం ఏడాదికి ఒక్కో శిక్షణ కేంద్రం నుంచి 1,920 మందికి శిక్షణ ఇవ్వడంతోపాటు ఉపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసిన ప్రభుత్వం.

తాజాగా ఏపీఎస్ఎస్డీసీ 102 కోట్ల వ్యయంతో, 6 నైపుణ్య కాలేజీలకు టెండర్లను పిలిచింది. ఇందులో భాగంగా కృష్ణా జిల్లాలో విజయవాడ, మచిలీపట్నంలో 2 నైపుణ్య కాలేజీలను, గుంటూరు జిల్లాలో నల్లపాడు, బాపట్ల, నర్సరావుపేటలో 3 నైపుణ్య కాలేజీలను, ప్రకాశం జిల్లా ఒంగోలులో ఒక నైపుణ్య కాలేజీని ఏర్పాటు చేయనున్నారు.

గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న పరిశ్రమ అనుకూలిత నైపుణ్య శిక్షణ ద్వారా రానున్న మూడేళ్ళలో వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకశాలు పొందనున్నారు.

## సెప్టెంబర్ 27న - బంద్

తాడేపల్లి: రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 27 న జరిగే భారత బంద్ ను జయప్రదం చేయండి. కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసిస్తూ సెప్టెంబర్ 27 న జరిగే భారత బంద్ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య అన్నారు.

వడ్డేశ్వరం లో జరిగిన సిఐటియు విస్తృత సమావేశం బత్తుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చెంగయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లగా మార్చారని అన్నారు.

## పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని కలిసిన కుప్పం ఇంచార్జి భరత్ కుటుంబ సభ్యులు

రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని కుప్పం వైకాపా సమన్వయ కర్త భరత్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి మాజీ కుప్పం వైకాపా ఇంచార్జి, స్వర్గీయ డా. చంద్రమౌళి మంచి స్నేహితులు కావడంతో పాటు తిరుపతిలో ఇద్దరు విద్యాభ్యాసం ఒక్కటిగా చేశారు. దింతో ఇరు కుటుంబల మధ్య ప్రత్యేక అనుబంధం ఉన్నది. ఈ క్రమంలో కుప్పం ఇంచార్జి భరత్ కుటుంబసమేతంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఇంటికి వెళ్లడం జరిగింది. భరత్ కుటుంబ సభ్యుల యోగక్షేమలను అడిగి తెలుసుకోవడం పాటు కుప్పం నియోజకవర్గ అభివృద్ధి పై అరా తీశారు. అదేవిధంగా కుప్పం రాజకీయలపై మెలకవులు నేర్పుతు భరత్ రాజకీయ ఉన్నతికి అన్ని విధాలుగా తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని భరత్ కుటుంబ సభ్యులకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి తెలియజేశారు



## రౌడీషీటర్ల కు నార్త్ జోన్ డిఎస్పీ కౌన్సిలింగ్...

గుంటూరు జిల్లా, తాడేపల్లి: తాడేపల్లి మండల పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన:నార్త్ జోన్ డిఎస్పి రాంబాబు

క్షణికావేశంతో చేసిన పొరపాట్లను సత్ప్రవర్తనతో సరిచేసుకోండి

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

సత్ప్రవర్తనతో మెలిగిన వారి పై ఉన్న రౌడీషీట్ తొలగించే ప్రక్రియ కచ్చితంగా జరుగుతుంది

మీ కుటుంబం కోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం మీలో మార్పు రావాలి: డిఎస్పీ రాంబాబు

రౌడీ షీటర్స్ కౌన్సిలింగ్ లో డిఎస్పి తో పాటు తాడేపల్లి సీఐలు శేషగిరిరావు సాంబశివరావు" ఎస్ ఐ లు శ్రీనివాస రావు నారాయణ తాడేపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతిభకు గుర్తింపు: విద్యార్థులను ఆకాశాన తిప్పిన టీచర్

సొంత ఖర్చుతో కల తీర్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు




ప్రతిభ కనబర్చిన విద్యార్థులు విమానంలో ప్రయాణం

ముదిగుబ్బ: అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలంలోని మద్దన్నగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయుడు రమేశ్ తన సొంత ఖర్చుతో విమానంలో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఆజాదీకి అమృత్ మహోత్సవంలో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థులను జాతీయ నేతల వేషధారణలో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు విమానంలో తీసుకెళ్లారు. ఏటా చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి విమానంలో విహరింపజేస్తుంటారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది ఐదుగురు విద్యార్థులను పిలుచుకెళ్లారు.

## ముస్లిం యూత్ లీగ్...

గుంటూరులో జరిగిన ముస్లిం యూత్ లీగ్ రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన ముస్లిం లీగ్ పార్టీ శ్రేణులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో అనేక లోటుపాట్లు జరిగి ఉంటాయని పార్టీ భావిస్తోంది. ఈ లోటుపాట్లు ఏవి కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిన పొరపాట్లు కావు. బైక్ ర్యాలీ వస్తుండగా మధ్యలో పోలీసులు ఆటంకాలు కల్పించడం వల్ల కార్యక్రమము అనుకున్న సమయంలో ప్రారంభం కాకుండా గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. దానివల్ల పార్టీ ప్రముఖులకు మాట్లాడే అవకాశం, వేదిక మీదికి పిలిచి అవకాశం లేకుండా పోయింది. అంతేకాకుండా ఈ సమావేశానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు సమావేశం లో కూర్చుని వచ్చిన విషయం కూడా నిర్వాహకులకు చెప్పక పోవడం వల్ల వేదిక మీదకి పార్టీ రాష్ట్రస్థాయి నాయకుల్ని పిలవ లేక పోవడం జరిగింది. నాగూర్ షరీఫ్, అంజాద్ ఖాన్ గారి శ్రీమతి గారి విషయంలో అలా జరిగింది తప్ప నించి అందులో ఏ విధమైనటువంటి దురుద్దేశం లేదు. ఇలాంటి పొరపాట్లు అనుకోకుండా జరిగింది ఇందులో ఏ దురుద్దేశం లేదు, కాబట్టి పెద్ద మనసుతో వాటిని మర్చిపోయి అందరూ పార్టీ అభివృద్ధి కోసం యధావిధిగా పని చేయాలని కోరుతున్నాము.

ఇలాంటి సమావేసాలు భవిష్యత్తులో చాలా జరుగుతాయి. ఇది మొదటి సమావేశం తప్ప నుంచి చివరి సమావేశం కాదని ప్రతి ఒక్కళ్ళు గమనించ మనవి. ఇప్పుడు జరిగిన లోటుపాట్లు భవిష్యత్తులో జరగకుండా తగు చర్యలు తీసుకుని జాగ్రత్తగా నిర్వహిస్తాము. సమావేశము అత్యంత విజయవంతమైన అందుకు ఆనందంగా ఉన్నా, అనుకోని కొన్ని పొరపాట్ల వల్ల కొంతమంది ముస్లిం పార్టీ శ్రేణులకు మనస్థాపం కలిగించినందుకు చింతిస్తున్నాము.


షేక్ ఖాజావలి,ప్రధాన కార్యదర్శి
ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ

## కృష్ణా జిల్లాలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై టీడీపీ దాష్టీకం

ఆగిరిపల్లి(నూజివీడు): వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు బీరు సీసాలతో దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు కృష్ణాజిల్లా ఆగిరిపల్లి ఎస్ఐ నంబూరి చంటిబాబు తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని వట్టిగుడిపాడుకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త యలవర్తి సుదర్శనం ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. 3 రోజుల నుంచి అదే గ్రామానికి చెందిన యలమర్తి బసవరాజుకు చెందిన గేదెలు సుదర్శనం ఇంటి ఆవరణలోకి వచ్చి వంగ మొక్కలను నాశనం చేశాయి.

దీంతో 2 కుటుంబాల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీనిపై ఈ నెల 9న పెద్ద మనుషుల మధ్య పంచాయితీ పెట్టగా అక్కడకు చేరుకున్న టీడీపీ కార్యకర్తలు యలమర్తి వంశీ, రామస్వామి, వసంతబాబు, బసవరాజు, రాంబాబు ఖాళీ బీరు సీసాలతో సుదర్శనం, అతని బంధువులు రాజేష్, యలమర్తి రాజేష్, ప్రశాంత్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయాలపాలైన నలుగురిని స్థానికులు నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. వంశీ, రామస్వామి, వసంతబాబు, బసవరాజు, రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

**COVID-19 HELPLINE 104**




## జిల్లాలోని 17 పి.హెచ్.సి.ల పరిధిలో శతశాతం వ్యాక్సినేషన్

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రమణకుమారి

విజయనగరం: జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కోవిడ్ టీకాలు వేయడంలో శతశాతం లక్ష్యాలను సాధించాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.వి.రమణకుమారి వెల్లడించారు. జిల్లాలోని మక్కువ పి.హెచ్.సి. అత్యధికంగా లక్ష్యాన్ని మించి 124 శాతం వ్యాక్సినేషన్ చేసినట్టు పేర్కొన్నారు. విజయనగరం పట్టణ పరిధిలోని లంకాపట్నం, పూల్ బాగ్ కాలనీ అర్బన్ పి.హెచ్.సి.లు, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం వందశాతం వ్యాక్సినేషన్ సాధించాయన్నారు. జియ్యమ్మవలస మండల పరిధిలోని జియ్యమ్మవలస, ఆర్.ఆర్.బి.పురం పి.హెచ్.సిలు, పార్వతీపురంలోని బందలుప్పి, రామభద్రపురంలోని ఆరికతోట, బొబ్బిలిలోని పిరిడి, బొండపల్లిలోని దేవుపల్లి, నెల్లిమర్లలోని కొండవెలగాడ, సాలూరులోని మామిడిపల్లి, మెంటాడ, జి.ఎల్.పురంలోని దుడ్డిఖల్లు, కొమరాడలోని కె.ఆర్.బి.పురం, కురుపాంలోని నీలకంఠాపురం, ఎస్.కోటలోని బొద్దాం పి.హెచ్.సిలు ఆదివారం నాటికి శతశాతం వ్యాక్సినేషన్ పూర్తి చేశాయన్నారు.

తెర్లాం మండలంలోని పెరుమాలి పి.హెచ్.సి. 99.6శాతం, నెల్లిమర్ల మండలం సతివాడ పి.హెచ్.సి. 99శాతం లక్ష్యాలు పూర్తిచేసి శతశాతం వ్యాక్సినేషన్‌కు చేరువలో ఉన్నట్టు పేర్కొన్నారు. జిల్లాలోని మరో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 90శాతంకు పైగా వ్యాక్సిన్ లక్ష్యాలు చేరుకొని శతశాతం పూర్తిచేసేందుకు దగ్గరలో వున్నట్టు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి సారధ్యంలో, జాయింట్ కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్ పర్యవేక్షణలో జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బంది, క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సినేషన్ లక్ష్యాలు సాధించడంలో చేస్తున్న కృషిని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అభినందించారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగించి అన్ని పి.హెచ్.సిల ద్వారా శతశాతం లక్ష్యాలను పూర్తిచేయడంలో సహకరించాలని కోరారు.



# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం-మంత్రి అవంతి



**రాజధాని వార్తలు, విశాఖ:** స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం వ్యతిరేకిస్తూ మహా పాదయాత్రను ఇటీవల మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కాకతీయ గేట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ప్రారంభించిన ఈ పాదయాత్రలో గ్రేటర్ విశాఖ మేయర్ హరి వెంకట కుమరి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ లాభాల్లో నడుస్తోందన్నారు. పార్టీలకతీతంగా స్టీల్‌ప్లాంట్ కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏడు నెలలుగా రోడ్లపైకి వచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంపై వ్యతిరేకిస్తున్న కేంద్రం పట్టించుకోవడం లేదని మంత్రి మండిపడ్డారు.

### కేంద్రం నిర్లక్ష్యం...

విభజన హామీలను పట్టించుకోకుండా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ధ్వజమెత్తారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. స్టీల్‌ప్లాంట్ కోసం పోరాటం చేస్తూనే ఉంటామని ఎమ్మెల్యే అమర్‌నాథ్ అన్నారు.

### సామాన్యులకు భారీ షాక్.. మరింత పెరగనున్న గ్యాస్ ధరలు

న్యూఢిల్లీ: ఇప్పటికే పెరుగుతున్న పెట్రో, డీజిల్ ధరలు వల్ల సామాన్యుడి నడ్డి విరుగుతుంటే మరోపక్క ఎల్‌పీజీ గ్యాస్, వంట నూనె వంటి నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యుడు బ్రతుకు జీవుడా అంటూ జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే, సామాన్యులపై వచ్చే నెలలో మరో భారం పడనున్నట్లు తెలుస్తుంది. వచ్చే నెల అక్టోబర్ నెలలో గ్యాస్ సిలిండర్ ధరలు భారీగానే పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. గ్యాస్ ధరలు ఏకంగా 57 - 70 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేల గ్యాస్ సిలిండర్ ధరలు నిజంగానే పెరిగితే ఇక వాటిని కొనాలంటే సామాన్యుడికి భారంగా మారే అవకాశం ఉంది.

కేంద్ర ప్రభుత్వం 2014లో ప్రవేశపెట్టిన డొమెస్టిక్ గ్యాస్ పాలసీ నియమాల ప్రకారం.. ప్రతి 6 నెలలకు ఒకసారి నేచురల్ గ్యాస్ ధరలను సమీక్షిస్తుంది.

# ప్రశ్నిస్తే కేసులు-అండగా నిలిస్తే అరెస్టులు

**రాష్ట్రంలో ప్రస్నార్ధకమైన మహిళా భద్రత**

గుంటూరు జిల్లా నరసరావుపేట లో ఉన్మాది చేతిలో హత్యకు గురయిన యువతీ. అనూష కుటుంబాన్ని కలిసి తన సానుభూతిని తెలియజేసేందుకు వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పర్యటనపై ప్రభుత్వ జులుం సిగ్గుచేటు లేని దిశా చట్టం పేరుతో ప్రచారం హోరెత్తించారు,వారంలో విచారణ ,21 రోజుల్లోశిక్ష అన్నారు ,

భాదితుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ,వారికి న్యాయం చెయ్యండి ..అంతేగాని పరామర్శకు వెళుతున్న టీడీపీ నాయకులను ,కార్యకర్తలను అరెస్ట్ చెయ్యడం దారుణం

నారా లోకేష్ గారికి మద్దతుగా ఉండవల్లి నివాసం వద్దకు బయలుదేరిన గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ను, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు లను, తాడేపల్లి పట్టణ %ఙచీూఖీ% అధ్యక్షుడు కంభం సాయిచంద్ ,షేక్ నాగుల్ మీరా,ఓలేటి రాము, హరికృష్ణ , సయ్యద్ ఖాదర్, షేక్ బుడే అరెస్ట్ చేసి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్, ఆ తదుపరి తాడికొండ పోలీస్ స్టేషన్ కు తరలించగా..

నారా లోకేష్ గారికి మద్దతుగా దుగ్గిరాలనుండి గన్నవరం బయలుదేరిన దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షులు గూడూరు వెంకటరావు ,ఏమినేని కోటేశ్వరరావు ,అంచె రవిచంద్ లను వారధి వద్ద అదుపులోకి తీసుకుని తాడేపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావును గన్నవరం ఎయిర్ పోర్ట్ వద్ద అదుపులోకి తీసుకుని గన్నవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు

నారా లోకేష్ వెంట ఉన్న మంగళగిరి పట్టణ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్ ,కమిటీ సభ్యులు తుమ్మల అనురాగ్ ,తాటి అవినాష్ , మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్ ,కోట తరుణ్ లను అరెస్ట్ చేసి విజయవాడ గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు

రాష్ట్రంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతుంటే అడ్డుకోవడంలో కనీసం చిత్తశుద్ధి లేని ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం, భాదితులను పరామర్శించేందుకు వెళ్తున్న వారిని అడ్డుకుని పోలీస్ స్టేషన్ లకు తరలించడం దారుణం


GOUSE BASHA FURNITURE WORKS
Ponnur Road, hussaing Nagar 2nd lane, Mosque Complex, GUNTUR
Proprītor Hamadi # 9985271827

Yasin Khan, Biryani Specialist, Guntur, 9490742601

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

EDUCATION

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

VENDORS

- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

HOSPITALS

- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

INSTITUTIONS

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

CHARITABLE

- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

పెళ్లి పందిరి

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

AYYOOB BIRYANI HOUSE, Ibrahimpatnam 9502727306


# మీ సిబిల్ స్కోర్ పెరగాలంటే..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**

◆ **క్రెడిట్ కార్డ్ వినియోగిస్తున్నారా? మీ సిబిల్ స్కోర్ పెరగాలంటే..**

పర్సనల్ లోన్, హోమ్ లోన్, వెహికల్ లోన్ ఇలా ఎలాంటి రుణం కావాలన్నా సిబిల్ స్కోర్(క్రెడిట్ స్కోర్) చాలా అవసరం. సిబిల్ స్కోర్ బాగుంటేనే ఫైనాన్షిల్ క్రైసిస్ నుంచి బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు ఆదుకుంటాయి. వరల్డ్ బ్యాంక్ డేటా ప్రకారం..వరల్డ్ వైడ్ గా 190 మిలియన్ల మంది రుణాల్ని తీసుకునే అవకాశాన్ని కోల్పోయినట్లు తేలింది. అయితే ఆర్థిక వ్యవహారాల్లో కీరోల్ ప్లే చేసే సిబిల్ స్కోర్‌ను పెంచుకునే మార్గాలు అనేకం ఉన్నా..వాటిలో ఉద్యోగస్తులు సిబిల్ స్కోర్‌ను పెంచేందుకు ప్రత్యేక పద్దతులు ఉన్నాయి.

◆ **లోన్ తీసుకోవాలంటే సిబిల్ స్కోర్ ఎందుకు అంత ముఖ్యం?**

వన్ స్కోర్ సీఈఓ అనురాగ్ సిన్హా తెలిపిన వివరాల ప్రకారం.. 'క్రెడిట్ స్కోరు అనేది 300 నుండి 900 వరకు ఉండే మూడు అంకెల సంఖ్య. ఇది మన ఆర్థిక వ్యవహారాలు ఎలా ఉన్నాయో చెబుతోంది. లోన్ కోసం అప్లై చేసినప్పుడు.. ఆ లోన్ ఎందుకు ఇవ్వాలనే అంశాన్ని బ్యాంకులు పరిగణలోకి తీసుకునే ముఖ్యమైన బెంచ్ మార్కే ఈ సిబిల్ స్కోర్.

"సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉంటే బ్యాంకులు మీకు లోన్లు ఇచ్చేందుకు ఇంట్రస్ట్ చూపిస్తాయి. అదే స్కోర్ తక్కువగా ఉంటే మీరు ఆర్థికంగా ఏ స్థాయిలో ఉన్నారనే విషయాన్ని గుర్తించి రుణాల్ని ఇచ్చేందుకు తిరస్కరిస్తాయి.అందువల్ల తక్కువ వడ్డీ రేటు, క్రెడిట్ కార్డ్‌లో లిమిట్ ఎక్కువగా కావాలన్నా ఈ సిబిల్ స్కోర్ చాలా అవసరమని' అనురాగ్ సిన్హా అన్నారు.

◆ **ఉద్యోగస్తులు తమ సిబిల్ స్కోర్ పెంచుకోవాలంటే**

చాలా మంది తొలిసారి ఉద్యోగంలో జాయిన్ అయిన తర్వాత లోన్ తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. కానీ సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు కొన్ని పద్దతులు పాటిస్తే సిబిల్ స్కోర్ పెంచుకోవచ్చని వన్ స్కోర్ సీఈఓ అనురాగ్ సిన్హా తెలిపారు.అంతేకాదు సిబిల్ స్కోర్ ఎలా పెంచుకోవాలో తెలిపారు.

◆**సురక్షితమైన క్రెడిట్ కార్డును పొందాలి:** కొన్ని సందర్భాల్లో బ్యాంకుల నుంచి సెక్యూరేర్ లేని క్రెడిట్ కార్డ్‌లను తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు బ్యాంకులు లేదా ఫైనాన్స్ కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా క్రెడిట్ కార్డ్‌లను అందిస్తుంటాయి. వాటిలో సెక్యూర్ క్రెడిట్ కార్డ్‌లు 75-80 శాతం సిబిల్ స్కోర్ బాగుండేందుకు దోహదం చేస్తాయి. కాబట్టి ఏ క్రెడిట్ కార్డ్ తీసుకుంటే మంచిదో ముందే తెలుసుకోవాలి.

◆**సకాలంలో ఈఎంఐ చెల్లించడం :** లోన్ EMI లేదా క్రెడిట్ కార్డ్ బిల్లులు సకాలంలో చెల్లించాలి. ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సేవలను (ECS) సెట్ చేయడం ద్వారా మీ EMI,లేదా క్రెడిట్ కార్డ్ రీపేమెంట్‌లు చేసుకోవచ్చు. అయితే, కొన్నిసార్లు అనేక కారణాల వల్ల మొత్తం ఈఎంఐని చెల్లించలేకపోవచ్చు. అటువంటి పరిస్థితులలో చెల్లింపును కోల్పోకుండా డిఫాల్ట్‌ని నివారించడానికి మీరు కనీసం మొత్తాన్ని చెల్లించాలి.

◆**ఎక్కువ సార్లు లోన్ కోసం అప్లయ్ చేయడం :** సిబిల్ స్కోర్ అనేది క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ వారిచే ఇవ్వబడే మూడంకెల సంఖ్య. ఇది 300 నుంచి 900 వరకు ఉంటుంది. మీరు ఎక్కువ సార్లు లోన్ కోసం అప్లయ్ చేస్తే దాని ప్రభావం సిబిల్ స్కోర్ పై పడుతుంది. సిబిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుంది.

◆**సిబిల్ స్కోర్ లేకుండా రుణం పొందవచ్చా?**

తక్కువ వడ్డీ రేటుతో రుణం పొందడానికి ఎక్కువ సిబిల్ స్కోర్ ఉండటం మంచిది. సిబిల్ స్కోర్ స్కోరు లేనప్పుడు బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, ట్రాన్సక్షన్లు ఆధారంగా బ్యాంకులు మీరు ఆర్థికంగా ఎలా ఉన్నారనే విషయాన్ని అంచనా వేస్తాయి. కాబట్టి సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉండటమే మంచిది

◆**సురక్షిత రుణాల రకాలు:**

- మాటిగేజ్ లోన్ లేదా ప్రాపర్టీ లోన్
- కారు లోన్
- హౌజ్‌లోన్
- ఏదైనా బిజినెస్ లోన్ (యంత్రాలు/ముడి పదార్థాలు/భవనాలు)
- ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై రుణం

◆**సిబిల్ స్కోర్ తగ్గిపోవడానికి ప్రధాన కారణాలు:**

ఆలస్యంగా చెల్లించడం: ఒకటి లేదా రెండు ఆలస్యమైన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు కూడా మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఆలస్యంగా లోన్ పే చేయడం వల్ల మీ క్రెడిట్ కార్డ్, సిబిల్ స్కోర్ పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి.

**క్రమపద్ధతిలో చెల్లించకపోవడం:** ఉదాహరణకు తీసుకున్న లోన్ ఈఎంఐ కొన్నిసార్లు చెల్లించాల్సిన మొత్తంలో కొద్ది మొత్తాన్ని మాత్రమే చెల్లిస్తుంటాం. అలా పే చేయడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోతుంది.

◆**ఎక్కువ సంఖ్యలో లోన్ల కోసం అప్లయ్ చేయడం:** సిబిల్ స్కోర్ అనుగుణంగా బ్యాంకులు రుణాల్ని ఇస్తుంటాయి. అయితే బ్యాంకులు రుణాల్ని ఇచ్చేందుకు తిరస్కరిస్తే మనం వేరే బ్యాంక్ ద్వారా లోన్ తీసుకునేందుకు ప్రయత్నిస్తుంటాం. ఇలా చేయడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోతుందని బ్యాంకర్లు చెబుతున్నారు.

◆**మీ సిబిల్ స్కోర్ తక్కువగా చూపించడం:** కొన్ని సార్లు మన సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉన్నా.. మోసపూరిత కార్యకలాపాల వల్ల సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని చూపిస్తాయి. సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉందని అనిపిస్తే బ్యాంకు అధికారుల్ని సంప్రదించి సిబిల్ స్కోర్‌ను సరిచేయించుకోవాలి. లేదంటే భవిష్యత్‌లో రుణాల్ని పొందే అవకాశాన్ని కోల్పోతాము.

### తనఖా రుణాలలో వృద్ధి

హైదరాబాద్: దేశంలో మార్టిగేజ్ లోన్స్ శరవేగంగా వృద్ధి చెందుతున్నాయి. 1990లో స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 1 శాతంగా ఉన్న తనఖా రుణాల వాటా.. ప్రస్తుతం 11 శాతానికి చేరిందని నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ) తెలిపింది. దీని విలువ సుమారు రూ.27 లక్షల కోట్లుగా ఉందని ఇటీవల జరిగిన 'ట్రాన్స్‌ఫార్మింగ్ మార్టిగేజ్ లెండింగ్ ఫర్ డిజిటల్ ఇండియా' వెబినార్ సదస్సులో పాల్గొన్నారు. ఎన్‌హెచ్‌బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ భావే తెలిపారు.

గత ఐదేళ్లుగా దేశీయ గృహ రుణ మార్కెట్ 30 శాతం మేర వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అంతకుక్రితం ఏడాదితో పోలిస్తే 2021 ఆర్థిక సంవత్సరంలో రుణ పంపిణీ 185 శాతం పెరిగిందని చెప్పారు. ఇందులో 65 శాతం లోన్లు బ్యాంక్‌లు అందించాయి. ఇప్పటివరకు దేశంలోని అన్ని హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు తెలంగాణలో రూ.17,970 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.5,730 కోట్ల గృహ రుణాలను అందించాయి.

# మట్టివినాయక ప్రతిమలను పంపిణీ చేయించిన నారా లోకేష్



**రాజధాని వార్తలు, మంగళగిరి:** వినాయకచవితి పండగను పురస్కరించుకొని మంగళగిరి పట్టణం లో స్థానిక శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి సహకారం తో మంగళగిరి పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమల పంపిణీ భారీ స్థాయిలో జరిగినది

సకల విఘ్నాలను తొలగించే దేవుడు వినాయకుడు, వినాయక చవితి సందర్భంగా,పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి ప్రతిమల పంపిణీ చేపట్టినట్లుగా, ప్రజలు కరోనా నిబంధనలు పాటిస్తూ గణేషుడికి పూజలు నిర్వహించుకోవాలని,ఈ కరోనాను కూడా పారద్రోలాలని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తమ ఆకాంక్ష ను వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి,గుంటూరు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చావలి ఉల్లయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు తోట పార్ధ సారధి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు,పట్టణ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి గోపాల కృష్ణ,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, నియోజకవర్గం తెలుగుయువత సభ్యులు బిట్ర దుర్గారావు,పట్టణ కమిటీ సభ్యులు గోవాడ దుర్గారావు,భైరబోయిన శ్రీనివాసరావు,రూరల్ మండల కమిటీ సభ్యులు కర్నాటి సత్యన్నారాయణ,పట్టణ తెలుగుయువత కమిటీ సభ్యులు తాటి అవినాష్, ఎండీ ఆరిఫ్, వంగర హనుమాన్,కోట తరుణ్,పట్టణ బీసీ సెల్ కమిటీ సభ్యులు రుద్రు మురళీ, తన్నీరు కృష్ణ,మైనారిటీ సెల్ కమిటీ సభ్యులు షేక్ బుడే, షేక్ ఇంతియాజ్, సయ్యద్ ఖాదర్, సయ్యద్ ఖలీల్, నేరెళ్ల బాలాజీ,కోట సాయి మహేష్, తోట పవన్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

Vastitude Software Consulting, Jobs Md.Azar # 8639228444

# 2కె రన్ ఫర్ యువ

**రాజధాని వార్తలు, అమలాపురం:** భారతదేశం లో ఉన్నటువంటి యావత్తు యువతకు ఆదర్శమైనటువంటి స్వామి వివేకానంద చికాగో సమావేశంలో ప్రసంగించి భారతదేశ కీర్తి ప్రపంచానికి తెలియజేసి 128 సంవత్సరాలు అయిన సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో 2కె రన్ ఫర్ యువ అనే కార్యక్రమం యువమోర్చా అధ్యక్షులు కటికిరెడ్డి గంగాధరం అధ్యక్షతన స్థానిక అమలాపురం పట్టణంలో నిర్వహించారు. ఈ యొక్క రన్ ను జిల్లా బాడీబిల్డింగ్ ప్రధాన కార్యదర్శి కంకిపాటి వెంకటేశ్వరరావు స్థానిక గడియారం స్తంభం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు ఎర్రవంతెన వద్ద గల వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఈ కార్యక్రమానికి విచ్చేసిన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ ఏలూరు పార్లమెంట్ ఇన్చార్జ్ దేసినీడి కిరణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరిది




దుర్గ ప్రసాద్ ,జిల్లా ప్రధానకార్యదర్శులు కొండేటి ఈశ్వర్ గౌడ్,నేదునూరి రాజేష్, ఉపాధ్యక్షులు కాసీన ఫణీంద్ర , కార్యదర్శి బోంతు ఉదయ్ కుమార్ ,సోషల్ మీడియా కన్వీనర్ యనమదల వెంకట రమణ,జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు కేసినకుర్తి లక్ష్మీనారాయణ, అంగాని ధనుంజయ వర్మ మరియు యువకులు పాల్గొన్నారు.

vitap.ac.in
admission@vitap.ac.in
0863-2370444

విద్య పర్యాటకం సాంస్కృతికం వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
800-599-2233

# మెడికల్ స్టాఫ్ ఉద్యోగాలు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వచ్చాయి. ఒప్పంద ప్రాతిపదికన నియామకాలు జరగనున్న ఈ పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

## డీఎంహెచ్‌వో, అనంతపురంలో 60 మెడికల్ స్టాఫ్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం(డీఎంహెచ్‌వో).. నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ద్వారా ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ స్టాఫ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 60
- పోస్టుల వివరాలు: ఫోరెన్సిక్ స్పెషలిస్ట్ -01,జన రల్ ఫిజిషియన్-01, కార్డియాలజిస్ట్-01, మెడికల్ ఆఫీసర్-19, స్టాఫ్ నర్సులు-25, సైకియాట్రిక్ నర్స్-01, ల్యాబ్ టెక్నీషియన్-01, ఫిజియోథెరపిస్ట్-02, ఆడియోమెట్రీషియన్-02, సోషల్‌వర్కర్-02, కన్సల్టెంట్-01, హాస్పిటల్ అటెండెంట్-02,శానిటరీ అటెండెంట్-02.
- అర్హత: పోస్టుల్ని అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, జీఎన్‌ఎం /బీఎస్సీ, బీపీటీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ, ఎంబీబీఎస్, మెడికల్ పీజీ డిగ్రీ/డిప్లొమా, ఎండీ ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత పనిలో అనుభవం ఉండాలి.
- వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక విధానం: అకడమిక్ మార్కులు, పని అనుభవం, ఇతర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెయిటేజీ కేటాయించి తుది జాబితా విడుదలచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ చిరునామకు పంపించాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 15.09.2021
- వెబ్‌సైట్: https://ananthapuramu.ap.gov.in

## డీఎంహెచ్‌వో, కర్నూలులో 62 మెడికల్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కర్నూలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం(డీఎంహెచ్‌వో).. నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ద్వారా ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 62
- పోస్టుల వివరాలు: సైకియాట్రిస్ట్-01, ఫోరెన్సిక్ స్పెషలిస్ట్-01, జనరల్ ఫిజిషియన-01, కార్డియాలజిస్ట్-01, మెడికల్ ఆఫీసర్-28, స్టాఫ్ నర్సులు-22, ల్యాబ్ టెక్నీషియన్-01, ఫిజియోథెరపిస్ట్-01, ఆడియోమెట్రీషియన్-01, సోషల్ వర్కర్-02, కన్సల్టెంట్-01, హాస్పిటల్ అటెండెంట్-01, శానిటరీ అటెండెంట్-01.
- అర్హత: పోస్టుల్ని అనుసరించి పదో తరగతి, జీఎన్‌ఎం/బీఎస్సీ(నర్సింగ్), డీఎంఎల్/టీఎంఎల్‌టీ/బీఎస్సీ(ఎంఎల్‌టీ), సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, ఎంఎస్‌డబ్ల్యూ/ఎంఏ(సోషల్ వర్క్), ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత పనిలో అనుభవం ఉండాలి.
- వయసు: 01.07.2021 నాటికి 42ఏళు మించకుండా ఉండాలి.
- వేతనం: పోస్టుల్ని అనుసరించి నెలకు రూ.12,000 నుంచి రూ.1,10,000 వరకు చెల్లిస్తారు.
- ఎంపిక విధానం: అర్హత పరీక్షలో సాధించిన మార్కులు, వయసు, ఇతర వివరాల ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ చిరునామకు పంపించాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 15.09.2021
- వెబ్‌సైట్: https://kurnool.ap.gov.in

## డీఎంహెచ్‌వో, నెల్లూరులో 57 మెడికల్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన నెల్లూరు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం(డీఎంహెచ్‌వో).. నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ద్వారా ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 57
- పోస్టుల వివరాలు: సైకియాట్రిస్ట్-01, ఫోర్సెనిక్ స్పెషలిస్ట్-01, జనరల్ ఫిజిషియన్-01, కార్డియాలజిస్ట్-01, మెడికల్ ఆఫీసర్-23, ఫిజియోథెరపిస్ట్-02, స్టాఫ్ నర్సు-17, సైకియాట్రిక్ నర్స్-02, ఆడియోమెట్రీషియన్-02, సోషల్ వర్కర్-02, కన్సల్టెంట్-01, హాస్పిటల్ అటెండెంట్-02, శానిటరీ అటెండెంట్-02.
- అర్హత: పోస్టుల్ని అనుసరించి పదో తరగతి,జీఎన్‌ఎం/బీఎస్సీ(నర్సింగ్), డీఎంఎల్ /టీఎంఎల్‌టీ/బీఎస్సీ(ఎంఎల్‌టీ), సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, ఎంఎస్‌డబ్ల్యూ /ఎంఏ(సోషల్ వర్క్), ఎంబీబీఎస్, పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత పనిలో అనుభవం ఉండాలి.
- వయసు: 31.07.2021 నాటికి 42ఏళ్లు మించకుండా ఉండాలి.
- వేతనం: పోస్టుల్ని అనుసరించి నెలకు రూ. 12,000నుంచి రూ.1,10,000 వరకు చెల్లిస్తారు.
- ఎంపిక విధానం: అర్హత పరీక్షలో సాధించిన మార్కులు, వయసు, ఇతర వివరాల ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును జిల్లా వైద్య, ఆరోగ్యాశాఖాధికారి కార్యాలయం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ చిరునామకు పంపించాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 15.09.2021
- వెబ్‌సైట్:https://spsnellore.ap.gov.in

# ఎస్ఆర్ఎం పరిశోధనల్లో పురోగతి ప్రశంసనీయం

- ఎన్టీయు ప్రెసిడెంట్ ఛైర్ ప్రొఫెసర్ యు రామమూర్తి
- ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లతో పరిశోధనా ప్రాజెక్టులపై సమీక్ష
- ఎన్టీయూ-ఎస్ఆర్ఎం రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు సుముఖత



**రాజధాని వార్తలు, అమరావతి::** నాలుగేళ్ల కిందట ప్రారంభమైన ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏడాదిన్నర కాలంగా ఎదురవుతున్న కరోనా ప్రతికూల పరిస్థితుల్లోనూ పరిశోధనల పరమైన పురోగతి సాధించడం ప్రశంసనీయమని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (సింగపూర్) మెకానికల్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ స్కూల్ ప్రెసిడెంట్ ఛైర్ ప్రొఫెసర్ యు. రామమూర్తి అన్నారు. యూనివర్సిటీలోని వివిధ విభాగాల మధ్య ఇంటర్ డిసిప్లినరీ ప్రయత్నాలు ప్రభావవంతమైన ఫలితాలను ఇస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రొఫెసర్లను రామమూర్తి అభినందించారు.

మంగళవారం(07--9-2021) ఉదయం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరిశోధనల సమీక్షా సమావేశానికి ప్రొఫెసర్ రామమూర్తి హాజరై ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్లతో మాట్లాడారు. వివిధ రకాల నూతన పరిశోధనా ప్రాజెక్టులపై సమీక్షించి, సూచనలు ఇచ్చారు. యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణరావు సమన్వయకర్తగా వ్యవహరించి పరిశోధనా రంగంలో రాణిస్తున్న పలువురు ప్రొఫెసర్లను పరిచయం చేశారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ ప్రొఫెసర్లు డాక్టర్ మారం పార్థసారథి, ప్రొఫెసర్ రంజిత్ తాపా, డాక్టర్ మల్లిఖార్జునరావు, డాక్టర్ మన్నీథన్, డాక్టర్ మహేశ్ రవ్వాలతో పాటు మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ జీఎస్ వినోద్ కుమార్, డాక్టర్ షీలాసింగ్, డాక్టర్ జస్వీందర్ సింగ్లు బ్యాటరీ స్టోరేజ్ పరికరాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్ప్రేరకాలు, నోవెల్ మెటీరియల్స్, త్రీడీ టెక్నాలజీ రీసెర్చ్ ప్రాజెక్టుల గురించి పవర్ వివరించారు. పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు

ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణరావు మాట్లాడుతూ, ఫంక్షనల్, స్ట్రక్చరల్ మెటీరియల్స్ అడ్వాన్స్ రీసెర్చ్ కోసం ఏపీ ఎస్ఆర్ఎం క్యాంపస్లో ఎన్టీయూ, ఎస్ఆర్ఎం జాయింట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు అవసరమన్నారు. రెండు యూనివర్సిటీల నడుమ నైపుణ్యం, ఆధునిక టెక్నాలజీల అభివృద్ధికి ఈ సెంటర్ ఎంతగానో దోహదపడే వీలుందని నారాయణరావు స్పష్టం చేశారు. ఎన్టీయూ ప్రెసిడెంట్ ఛైర్ ప్రొఫెసర్ రామమూర్తి ఇందుకు సూత్రప్రాయంగా సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పీహెచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu 9406 62699

ప్రభుత్వ ప్రీ-మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహము (హాస్టల్)

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు ఈ వసతి గృహములో 100 మందికి చేరుటకు అవకాశము కలదు.

అర్హతలు : ఏదేని మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలి. (ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, సిక్కులు అయి ఉండాలి), తల్లితండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో రూ.1లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షలలోపు ఉండాలి. తెల్ల రేషన్ కార్డు దారులై ఉండాలి. నాన్ లోకల్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఎస్.సి., ఎస్.టి., బి.సి, ఓ.సి విద్యార్థులకు 10%, వికలాంగులకు 3% సీట్లు రిజర్వు చేయబడినవి.

సదుపాయాలు : ఈ వసతి గృహమునందు విద్యార్థులకు ఉచిత వసతితో పాటు, భోజనము, పాలు, గ్రుడ్లు, రాగిజావ, దుస్తులు, బెడ్‌సీట్స్, నోట్‌బుక్స్ మరియు కాస్మోటిక్స్ తదితర వసతులు కల్పించబడును.

వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయం, గోపాలరెడ్డి రోడ్, స్టేట్ గెస్ట్‌హౌస్ కాంపౌండ్, విజయవాడ, ఫోన్ : 0866-2975206.
వసతి గృహ సంక్షేమాధికారి, డో.నెం. 39-5-7a, మస్జిద్ వీధి, దర్గాపాహ ఇస్లామీ హైస్కూల్ ఎదురుగా, లబ్బీపేట, విజయవాడ, సెల్ : 8008234928.

## Andhra Pradesh State Skill Development Corporation

(Department of Skills Development & Training, Govt of Andhra Pradesh)

Skill AP APSSDC

### Job Fair at Gayathri College of Science & Management - Srikakulam

☆ Date: 18-SEP-2021 at 10:00 AM ☆

Venue: Gayathri College of Science & Management, Munasabpeta, Srikakulam - Andhra Pradesh

| S.No | Company Name | Job Role | Qualification | Vacancies | Age/Gender | Salary | Job Location |
|---|---|---|---|---|---|---|---|
| | | | Pharma Sector | | | | |
| 1 | Deccan Fine Chemicals | R&D/Production/QC | B.Sc,M.Sc (Chemistry) ,B.Pharmacy (2016 to 2021 Passed Outs Only) - | 100 | 18 - 27 Yrs, Male Only | Rs.20000/- to 21000/- Per Month | Tuni |
| 2 | Synaptic Labs | Trainee Chemist,Chemist | Intermediate,B.Sc,M.Sc | 60 | 18 - 27 Yrs, Male | Rs.10000/- to 14000/- Per Month | Atchuthapuram |
| 3 | Verdant Life Sciences Pvt Ltd | Chemist,Sr.Chemist, Executive - QC, Shift Incharge,Warehouse Assistants | B.Sc, M.Sc, B.Pharmacy | 30 | 18 - 27 Yrs, Male | Rs.16000/- to 35000/- (Freshers to Experienced)Experienced -3 to 5 Yrs | Visakhapatnam |
| | | | IT Sector | | | | |
| 4 | IBST | Recruiters,Java Developer,Dot Net Developer, Testing (QA)Engineer,React JS Developer,Web Developer,Project Manager | Any Graduation, MBA - HR,B.Tech (Freshers and 1 to 5 Yrs Experienced) | 30 | 18 - 28 Yrs, Male/Female | Upto Rs.7 Lakhs Per Annum | Visakhapatnam |
| 5 | Miracle Software Systems | Software Trainee/US IT Business Development Executive | Any Degree,B.Tech (CSE,IT,ECE),MBA,MCA | 100 | 18 - 28 Yrs, Male /Female | 1.4 L to 3.0 L Per Annum (Based on skill set) | Visakhapatnam |
| 6 | Trigeo Technologies Pvt Ltd | GIS Engineer | B.Com, B.Sc Computers,B.Tech ( 2018,19,20,21 Passed Outs Only) - | 40 | 18 - 28 Yrs, Male /Female | Rs.13597/- Per Month | Hyderabad |
| 7 | BN Infotec Solutions | Customer Support Executive (Voice Process/Non Voice Process)/Network Engineer/Telecaller | Any Graduation/Any B.Tech are Eligible | 80 | 2017-2021 Passed Outs Male /Female | Rs. 1.8 Lakhs Per Annum/For Telecallers - Rs 12,000/- Per Month | Visakhapatnam |
| | | | Manufacturing Sector | | | | |
| 8 | Avantel Limited | GAT (Graduate ApprenticeTrainee) | B.Tech -ECE Candidates Only ,Provisional certificate mandatory | 25 | 2019 ,2020 Passed outs only, Male | Rs.15000/- Per Month | Visakhapatnam |
| 9 | Medha Servo Drives Pvt Ltd | Technical Assistant Trainees | Diploma - Mechanical,ECE,EEE (Male Candidates Only) | 40 | 2019,20,21 Passed Outs Only - Minimum 70 % throughout all academics | Rs.2.49 Per Annum | Hyderabad |
| | | | Automobile Sector | | | | |
| 10 | Jayabheri Automotives Pvt Ltd | Sales Executives / Service Advisors/Cashiers /Spare parts associate/Supervisors /CCE | ITI Motor Mechanic,Any Degree ,B.Com with Tally,Diploma Mech,B.Tech Mech | 45 | 18 - 28 Yrs, Male /Female | Rs.11500/- to 14500/- Per Month | Srikakulam |

| S.No | Company Name | Job Role | Qualification | Vacancies | Age/Gender | Salary | Job Location |
|---|---|---|---|---|---|---|---|
| 11 | KIA | Trainee | Diploma - Mechanical | 50 | 18 - 25 Yrs, Male | Rs.13500/- Per Month | Ananthapuram |
| 12 | Synergies Castings Limited | Trainee | ITI, Diploma | 50 | 18 - 27 Yrs ,Male | Rs. 11500/- to 14000/- Per Month | Visakhapatnam |
| 13 | Hero Moto Corp | Production Operators | ITI ( All trades ) - Male & Inter (Female) | 50 | 18 - 25 Yrs | Rs.14977/- Per Month | Sricity,Nellore |
| 14 | TCL | Assembly /Rework / Testing Section | Degree /B.Tech All Branches | 50 | 19 - 30 Yrs (Male /Female) | Rs.12014/- Free Food + Accommodation + Transportataion | Renigunta, Chittoor |
| 15 | Raising Star I tech Pvt Ltd | LED TV Assembling Operator | SSC/Inter | 50 | 18 - 28 Yrs, Female | Rs. 10200/- Per Month (Training period) + Free Food & Accommodation | Sricity,Nellore |
| 16 | Sri Ranga Motors | Sales Executives | SSC,Intermediate,Any Degree | 10 | 18 - 27 Yrs | Rs.10000/- Per Month + Incentives | Srikakulam, Vizianagaram |
| | | | Retail Sector | | | | |
| 17 | Apollo Pharmacy | Pharmacist / Pharmacy Trainee/ Pharmacy Assistant | ITI,B.Pharmacy | 30 | 18 - 27 Yrs (Male/Female) | Rs.11000/- to 15000/- Per Month | Srikakulam, Vizianagaram, Visakhapatnam |
| 18 | Paytm | Sales Executives | Any Degree | 25 | 18 - 27 Yrs, Male | Rs.15000/- Per Month+ Incentives | Visakhapatnam |
| 19 | Tata Sky | Promoters | Intermediate | 50 | 18 - 25 Yrs, (Male/Female) | Rs.9000/- Per Month + Incentives | Srikakulam |
| | | | Banking Sector | | | | |
| 20 | Manappuram Gold Loan | Sales Executive ,Jr.Asst | Any Degree | 10 | 18 - 28 Yrs, Male | Rs.10000/- Per Month | Srikakulam, Visakhapatnam |
| 21 | Innov source | Branch Relationship Executive, Delivery Boys | Intermediate,Any Degree | 50 | 18 - 28 Yrs (Male/Female) | Rs.11000/- to 15000/- Per Month | Srikakulam |
| 22 | HDFC Bank | Multiple Roles | Any Degree | 20 | 18 - 28 Yrs, Male /Female | Rs.10500/- to 15000/- Per Month | Srikakulam |
| | | | Aqua Sector | | | | |
| 23 | Naga Hanuman Fisheries | Stores,Maintainence, Accounts, Production,QC | ITI(Fitter,Electrical), CMA, B.Com,B.Sc ,M.Sc,M.Com | 20 | 18 - 27 Yrs, Male/Female | Rs.12000/- to 15000/- Per Month & Accommodation | Anandapuram |
| | | | Health Care Sector | | | | |
| 24 | Gems Hospital | Staff Nurse | B.Sc Nursing (Female) | 20 | 2018 to 2020 Passed Outs Only | Rs.12000/- to 14000/- Per Month | Srikakulam |
| | | | Service Sector | | | | |
| 25 | Raxa Securities Solution | Securities | SSC | 50 | 18 - 35 Yrs (Male/Female) | Rs.10000/- Per Month | Srikakulam, Vizianagaram, Visakhapatnam |

Register at: www.apssdc.in

Please Contact: Sudheer - 8099484432, Prasanth - 8985611833, Sreekar- 8374000973, Rambabu- 9542205294, Vamsi- 7286042743

apssdc.in AP State Skill Development AP_Skill

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com